
తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

సంపుటి 1 సంచిక :156 ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదరాబాద్ గురువారం 09-01-2025 వెల: 5/రూ.

# పెను విషాదం



## వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీలో అపశ్రుతి
## బైరాగిపట్టెడ కేంద్రంలో తీవ్ర తొక్కిసలాట

తిరుపతి, బ్యూరో జనవరి 08 (డైలీ రిపోర్ట్):
తిరుపతిలో అపశ్రుతి చోటు చేసుకుంది. వైకుంఠ ద్వార సర్వ దర్శన టికెట్ల జారీలో తొక్కిసలాట జరిగింది. విష్ణు నివాసం వద్దకు పెద్ద ఎత్తున భక్తులు రావడంతో తోపులాట జరిగింది. ఈ ఘటనలో తమిళనాడులోని సేలంకు చెందిన భక్తురాలు మృతి చెందింది. ఇక మరికొందరి భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే గమనించిన స్థానికులు గాయపడిన వారిని రుయా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారు చికిత్స పొందుతూ చనిపోయారు. దీంతో మృతుల సంఖ్య నాలుగుకి చేరింది. అలాగే మరోవైపు తిరుపతి బైరాగిపట్టెడలోని రామానాయుడు స్కూల్ దగ్గర కూడా తొక్కిసలాట జరిగింది. మరోవైపు తిరుపతిలో టికెట్ కౌంటర్ల వద్ద ఏర్పాట్లపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి బందోబస్తు లేకుండా భక్తులను ఒకేసారి క్యూలైన్లలోకి వదలడంతో తొక్కిసలాట జరిగిందని మండిపడుతున్నారు. పాలన వ్యవస్థ నిర్వహణ లోపమే దీనికి కారణమంటున్నారు.

- తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతిలో టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు నాయకులు తమ సంతాపం తెలిపారు.



# కబ్జా కోరల్లో ఎస్సీ స్మశాన వాటిక

-అనాదికాలంగా ఎస్సీ మాదిగల స్మశాన వాటిక ,ఇప్పుడు కబ్జా కోరల్లో చిక్కింది.
-ఇదేమిటనీ అడిగిన మాదిగలపై అక్రమ కేసులు.

**అనంతగిరి,జనవరి08,(డైలీ రిపోర్ట్):**

మండలం పాలవరం గ్రామం లో సర్వేనెంబర్ గల 233 ప్రభుత్వ భూమి ఎస్సీ మాదిగల స్మశాన వాటిక 86 సంవత్సరాలుగా తాతల ముత్తాతలు నుండి అనాది కాలంగా కొనసాగుతూ వచ్చింది దహన సంస్కారాలు తీసుకపోయే మార్గం మధ్యలో వ్యవసాయానికి పోయే బీ కాలువ అడ్డుగా ఉండటం వలన ఆ కాలువ లో శవాలు కూడా అందులో పడ్డ దాఖలాలు కూడా ఉన్నాయి ఇలా ఇబ్బందికరంగా ఉన్నాయని పెద్ద మనుషుల సమక్షంలో మరో చోటుకి అందరూ తీసుకుపోయే దాంట్లోకి మార్చారు ఇప్పుడు అదే అదునుగా తీసుకొని కొంతమంది ఎవరు అడిగేవాడు లేడు అనే ధీమాతో రాజకీయ పలుకుబడితో అక్రమ తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేస్తున్నారు అడిగిన ఎస్సీ మాదిగలపై అక్రమ కేసులు పెడుతున్నారు ఇది ఇలా ఉంది అని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు వచ్చి 233 సర్వేగల ప్రభుత్వ భూమి మాదిగల స్మశాన వాటికను సర్వే చేసి పంచనామం చేశారు గెట్ టు రాళ్లు బాది వెళ్లిపోయారు మరలా గెట్ టు రాళ్లు ఉడపీకి కొంతమంది కబ్జా చేస్తున్నారు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు ,



# ప్రణాళిక బద్దంగా అభివృద్ధి పనులు చేపడుతాం

-నానక్ రామ్ గుడా లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం





**శేరిలింగంపల్లి , (డైలీ రిపోర్ట్) , జనవరి 08:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడా లో రూ 40.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కాలనీ వాసులతో మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, తిరుపతి,సీనియర్ నాయకులు, కిషన్ గౌలి, సుమన్,శ్రీకాంత్ రెడ్డి, బాబ్లీ సింగ్, రాజు, శ్రీను, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి,నానక్ రామ్ గుడా వాసులు,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు లేని పట్టణంగా తీర్చిదిద్దటమే నా ధ్యేయం కమీషనర్



**నందిగామ,జనవరి08,(డైలీ రిపోర్ట్):**

"స్వచ్ఛ నందిగామ" మా లక్ష్యం కమీషనర్ ఈవి రమణబాబు

గుంతలు లేని పట్టణంగా నందిగామ పట్టణం ను తీర్చిదిద్దటమే నా ధ్యేయం అంటున్న కమిషనర్ ఈవి రమణబాబు అందరూ తీవ్ర చలిలో చలిమంటల వద్ద సేద తీరుతుంటే కమిషనర్ మాత్రం తీవ్ర చలిలో చలిని కూడా లెక్కచేయకుండా కూడా గుంతలు దగ్గరుండి పూడ్చి వేయిస్తున్నారు. పట్టణంలో పలుచోట్ల 100కు పైగా సిసి రోడ్లు గుంతలు కూడా పూడ్చివేసామని కమిషనర్ తెలిపారు

పట్టణ పరిధిలో ప్రధాన రహదారుల్లో గుంతలోల్ల ప్రమాదాలకు గురవుతున్నారని గుర్తించి ప్రధాన రహదారుల గుంతులన్నీ దగ్గరుండి కార్మికుల ద్వారా పూడ్చివేసే కార్యక్రమం చేపట్టారు ప్రధాన రహదారులు సిసి రోడ్లు గుంతల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు అనేక చోట్ల అనేకమంది ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడిపోయి తీవ్ర గాయాలు అయ్యారు పట్టణ ప్రజలు రోడ్లపై గుంతల వల్ల ప్రమాదాలకు గురి అవుతున్నారని తెలుసుకొని వెంటనే కమిషనర్ రంగంలో దిగి గుంతలు పూడ్చివేసే కార్యక్రమం చేపట్టారు

పట్టణ ప్రజలు మా సమస్యలు ఏమున్నా వెంటనే తెలుసుకొని పరిష్కరిస్తున్న కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు.